Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com 10 సోమవారం ఫిబ్రవరి 2025 సంపుటి :2 సంచిక: 138 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-







## బీజాపూర్ లో కాల్పుల మోత 31 మంది నక్సల్స్ మృతి... ఇద్దరు జవాన్ల మరణం భద్రతా బలగాలకు ఇది అతి పెద్ద విజయం అంటూ అమిత్ షా ట్వీట్

**ఫిబ్రవరి 9 తెలంగాణ వీణ**

మావోయిస్టులకు ఇవాళ అతి భారీ నష్టం జరిగింది. ఛత్తీస్ గఢ్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో 31 మంది నక్సల్స్ మృతి చెందారు. బీజాపూర్ జిల్లాలో జరిగిన ఈ కాల్పుల ఘటనలో ఇద్దరు జవాన్లు కూడా మరణించారు. ఈ ఎన్ కౌంటర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. "భారత్ ను నక్సల్స్ రహిత దేశంగా మార్చే దిశగా భద్రతా బలగాలు బీజాపూర్ లో అతి పెద్ద విజయం సాధించాయి.

## ఆ మూడు ఎమ్మెల్సీ స్థానాలు మావే - బండి సంజయ్

తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు

నేడు నల్గొండ జిల్లా బీజేపీ నేతలతో బండి సంజయ్ సమావేశం

ఢిల్లీ ఫలితాల స్ఫూర్తితో బీజేపీని గెలిపించాలని శ్రేణులకు పిలుపు

**ఫిబ్రవరి 9 తెలంగాణ వీణ**



ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ నల్గొండ జిల్లా బీజేపీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఆ మూడు ఎమ్మెల్సీ స్థానాలు బీజేపీనే గెలుచుకుంటుందని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. పూర్తి కమిట్ మెంట్ తో పనిచేసే క్యాడర్ బీజేపీకే సొంతమని అన్నారు. ఢిల్లీ ఫలితాల స్ఫూర్తితో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి పనిచేస్తున్నాయని... ఆ రెండు పార్టీల మధ్య క్విడ్ ప్రో కో నడుస్తోందని ఆరోపించారు.

# మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ రాజీనామా

మణిపూర్ లో కొన్నాళ్లుగా జాతుల మధ్య వైరం నాయకత్వ మార్పు తథ్యమంటూ కొన్నిరోజులుగా వార్తలు నేడు ఢిల్లీ వెళ్లి నడ్డా, అమిత్ షాలను కలిసిన బీరెన్ సింగ్ సాయంత్రానికి రాజీనామా



**ఫిబ్రవరి 9 తెలంగాణ వీణ**

కొన్నేళ్లుగా జాతుల మధ్య వైరంతో అట్టుడుకుతున్న మణిపూర్ రాజకీయాల్లో సంచలన పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి ఎన్. బీరెన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. బీరెన్ సింగ్ రాష్ట్ర గవర్నర్ అజయ్ భల్లాను కలిసి రాజీనామా పత్రం అందజేశారు. బడ్జెట్ సమావేశాల సమయంలో బీరెన్ సింగ్ రాజీనామా చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాజీనామా నేపథ్యంలో బీరెన్ సింగ్ మాట్లాడుతూ... మణిపూర్ ప్రజలకు సీఎంగా వ్యవహరించడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్టు పేర్కొన్నారు. మణిపూర్ కు సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. మణిపూర్ లో కేంద్రం పలు అభివృద్ధి పనులు చేపట్టిందని, ఇకపై కూడా అభివృద్ధి పనులు ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. మణిపూర్ లో నాయకత్వ మార్పు తథ్యమని కొన్నిరోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ఇవాళ ఉదయం బీరెన్ సింగ్ ఢిల్లీ వెళ్లి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, పార్టీ ప్రధాన వ్యూహకర్త అమిత్ షాలను కలిశారు. సాయంత్రానికి బీరెన్ సింగ్ రాజీనామా ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. 2023 మే నెలలో మణిపూర్ లో జాతుల మధ్య వైరం భగ్గుమంది. తీవ్రస్థాయిలో ప్రాణనష్టం జరిగింది. ఇటీవల నేషనల్ పీపుల్స్ పార్టీ మణిపూర్ లోని బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంది. ఇది జరిగిన కొన్ని రోజులకే నితీశ్ కుమార్ నాయకత్వంలోని జేడీయూ కూడా మణిపూర్ బీజేపీ సర్కారుకు కటీఫ్ చెప్పింది. మణిపూర్ అసెంబ్లీలో మొత్తం సభ్యుల సంఖ్య 60. ప్రస్తుతం బీజేపీ బలం 37. మరో ఎనిమిది మంది ఇతర ఎమ్మెల్యేలు కూడా బీజేపీకు మద్దతుగా ఉన్నారు.

## మోదీజీ, మమ్మల్ని ఓడించడం మీకీ జన్మలో అసాధ్యం..

కేజ్రీవాల్ పాత వీడియో వైరల్

**ఫిబ్రవరి 9 తెలంగాణ వీణ**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) దారుణ పరాజయాన్ని మూటకట్టుకున్న సంగతి తెలిసిందే. స్వయంగా పార్టీ చీఫ్ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కూడా ఓడిపోయారు. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్ మాట్లాడిన పాత వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఓ ప్రచార సభలో కేజ్రీవాల్ మాట్లాడుతూ.. 'మోదీజీ, మమ్మల్ని ఓడించడం మీకు ఈ జన్మలో సాధ్యం కాదు. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించడం మీవల్ల కాదు' అని అన్నారు. ఎన్నికల ఫలితాల్లో ఆప్ వెనుకబడడంతో సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ గా మారింది.కొంతమంది నెటిజన్లు ఈ వీడియోకు మీమ్స్ జత చేసి పోస్ట్ చేయడంతో అవి కూడా వైరల్ గా మారాయి. కేజ్రీవాల్ మాట్లాడిన మాటల తర్వాత వీడియోకు మీమ్స్ జతచేశారు. కేజ్రీవాల్ ను రాహుల్ గాంధీ ఆపుతున్నట్లు, మాట్లాడొద్దు, సైలెన్స్ గా ఉండు అన్నట్లు మీమ్స్ యాడ్ చేశారు. ఆప్ ను ఓడించడానికి వచ్చే జన్మ వరకు ఎందుకు ఇప్పుడే ఓడించామంటూ బీజేపీ కార్యకర్తలు ఈ వీడియోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. తాజా ఎన్నికల్లో సీఎం అతిశీ మినహా ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన పలువురు కీలక నేతలు ఓటమి పాలయ్యారు.



## బీసీ జనాభా తగ్గించి చూపడంపై రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి: కేటీఆర్

తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కేటీఆర్ సమావేశం అనంతరం ప్రెస్ మీట్ బీసీల జనాభాను ఐదున్నర శాతం తగ్గించి చూపించారని విమర్శలు బీసీ జనాభా గణనపై రీ సర్వే చేపట్టాలని డిమాండ్

**ఫిబ్రవరి 9 తెలంగాణ వీణ**

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ భవన్ లో తమ పార్టీలోని బీసీ నేతలతో సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇటీవల తీసుకువచ్చిన కులగణన సర్వే నివేదికలో బీసీ జనాభాను ఐదున్నర శాతం తగ్గించి చూపించారని ఆరోపించారు. దాదాపు 22 లక్షల మందిని లేనట్టుగా చూపించారని మండిపడ్డారు. బీసీ జనాభాను తగ్గించి చూపడంపై సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కులగణన పూర్తిగా తప్పుల తడక అని, అశాస్త్రీయం అని విమర్శించారు. కులగణన చిత్తు కాగితంతో సమానమని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్సీ తగలబెట్టాడని వెల్లడించారు. బీసీ జనాభాపై రీ సర్వే చేసి లెక్కలు తేల్చాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కులగణనలో కేసీఆర్, కేటీఆర్ పాల్గొనలేదని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## ఢిల్లీ సీఎం పదవికి అతిశీ రాజీనామా

ఎల్జీకి రాజీనామా లేఖ అందజేసిన ఆప్ నేత అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమితో రిజైన్ కల్కాజీ నుంచి గెలుపొందిన అతిశీ

**ఫిబ్రవరి 9 తెలంగాణ వీణ**



ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) సీనియర్ నేత అతిశీ మార్లేనా రాజీనామా చేశారు. ఈమేరకు ఆదివారం ఉదయం ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె. సక్సేనాకు తన రాజీనామా పత్రాన్ని అందజేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమి నేపథ్యంలో అతిశీ సీఎం పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా అతిశీ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తమ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బ అని వ్యాఖ్యానించారు. పార్టీ ఓటమి పాలైనప్పటికీ బీజేపీ అక్రమాలు, అవినీతిపై తాము చేస్తున్న పోరాటం మాత్రం ఆపబోమని స్పష్టం చేశారు. పార్టీలో కీలక నేతలు ఓడిపోవడం విచారకరమని అన్నారు. తనపై నమ్మకంతో గెలిపించిన కల్కాజీ ఓటర్లకు అతిశీ మరోసారి ధన్యవాదాలు తెలిపారు.కాగా, ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో జైలుపాలైనప్పటికీ సీఎం పదవిని అంటిపెట్టుకుని ఉన్న కేజ్రీవాల్.. బెయిల్ పై బయటకు వచ్చాక రాజీనామా చేశారు. పార్టీ సీనియర్ నేత అతిశీని ముఖ్యమంత్రి పదవిలో కూర్చోబెట్టారు. అనూహ్యంగా దక్కిన సీఎం పదవిలో బాధ్యతగా పనిచేస్తూనే ఎన్నికల తర్వాత మళ్లీ కేజ్రీవాలే సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తారని అతిశీ చెబుతూ వచ్చారు. అయితే, తాజా ఎన్నికల్లో కేజ్రీవాల్ సహా పార్టీ కీలక నేతలు ఓటమి పాలవడంతో అతిశీ తన పదవికి రాజీనామా చేశారు.

# టీజీ లాసెట్, పీజీ ఎల్‌సెట్, ఈసెట్ షెడ్యూల్ విడుదల చేసిన ఉన్నత విద్యామండలి

## మే 12న టీజీ ఈసెట్ ప్రవేశ పరీక్ష

## జూన్ 6న టీజీ లాసెట్, పీజీ ఎల్‌సెట్ ప్రవేశ పరీక్ష

2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి లా కోర్సుల్లో ప్రవేశాలకు తెలంగాణ ఉన్నత విద్యామండలి శనివారం షెడ్యూల్ విడుదల చేసింది. లాసెట్‌కు మార్చి 1 నుంచి, ఈసెట్‌కు మార్చి 3 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమవుతుంది.ఇంటర్ విద్యార్హతపై ఐదేళ్ల ఎల్‌ఎల్‌బీ, డిగ్రీ విద్యార్హతపై మూడేళ్ల ఎల్‌ఎల్‌బీ, ఎల్‌ఎల్‌బీ పూర్తయిన వారికి రెండేళ్ల ఎల్‌ఎల్‌ఎం కోర్సుల్లో ప్రవేశానికి లాసెట్ నిర్వహిస్తారు. ఈసారి పీజీ లాసెట్ ప్రవేశ పరీక్షల్లో సిలబస్‌ను స్వల్పంగా మార్పు చేశారు. పాలిటెక్నిక్ డిప్లొమా, బీఎస్సీ (గణితం) పూర్తి చేసిన వారు లేటరల్ ఎంట్రీ ద్వారా బీటెక్, బీ ఫార్మసీ కోర్సుల్లో నేరుగా రెండో ఏడాదిలో చేరేందుకు ఈసెట్ నిర్వహిస్తారు.

**ప్రవేశ పరీక్షల దరఖాస్తు షెడ్యూల్ ఇలా..**


టీజీ లాసెట్, పీజీ ఎల్‌సెట్ నోటిఫికేషన్- ఫిబ్రవరి 25,ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రారంభం- మార్చి 1 ,దరఖాస్తుల చివరి తేదీ- ఏప్రిల్ 15,అలస్య రుసుముతో- మే 25,పరీక్ష తేదీ: జూన్ 6,టీజీ ఈసెట్ షెడ్యూల్ నోటిఫికేషన్- ఫిబ్రవరి 25,ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం- మార్చి 3,ఆన్‌లైన్ దరఖాస్తుల చివరి తేదీ- ఏప్రిల్ 19,పరీక్ష తేదీ: మే 12

# చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై దాడి...

## రంగరాజన్ ఇంట్లో ఉన్న సమయంలో దాడి

## రామరాజ్య స్థాపనకు మద్దతు ఇవ్వాలన్న దుండగులు

## రంగరాజన్ నిరాకరించడంతో దాడి



హైదరాబాదులోని సుప్రసిద్ధ చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్ పై దాడి జరిగింది. రంగరాజన్ ఇంట్లో ఉన్న సమయంలో కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా లోపలికి ప్రవేశించారు. రామరాజ్య స్థాపనకు మద్దతు ఇవ్వాలని బెదిరించారు. అందుకు రంగరాజన్ నిరాకరించడంతో వారు ఆయనపై దాడికి పాల్పడ్డారు. తండ్రిపై జరుగుతున్న దాడిని అడ్డుకునేందుకు వచ్చిన రంగరాజన్ కుమారుడ్ని కూడా దుండగులు గాయపరిచారు. ఈ దాడిపై రంగరాజన్, చిలుకూరు ఆలయ మేనేజింగ్ కమిటీ చైర్మన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాడికి పాల్పడ్డ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా, చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై దాడిని పలు హిందూ సంఘాలు ఖండించాయి. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి.

# టిక్ టాక్ కొనుగోలు అంశంపై మస్క్ రియాక్షన్ ఇలా..

## టిక్‌టాక్‌ను కొనుగోలు చేసే ఆలోచన లేదన్న ఎలాన్ మస్క్

## తనకు కంపెనీలను కొనుగోలు చేయడంకంటే నెలకొల్పడం అంటేనే ఎక్కువ ఇష్టమన్న మస్క్

## 2017లోనే టిక్‌టాక్‌పై నిషేధం విధించిన భారత్ సహా పలు దేశాలు



ప్రముఖ షార్ట్ వీడియో యాప్ టిక్‌టాక్‌ను కొనుగోలు చేసే యోచన తనకు లేదని ప్రపంచ కుబేరుడు, ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ స్పష్టం చేశారు. అమెరికాలో నిషేధం ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో దాని నుంచి తప్పించుకునేందుకు అమెరికాలోని టిక్‌టాక్ కార్యకలాపాలను ఎలాన్ మస్క్‌కు విక్రయించాలని సంస్థ యాజమాన్యం యోచిస్తున్నట్లు ఇటీవల ప్రచారం జరిగింది. ఈ ప్రచారంపై మస్క్ స్పందించారు.గత నెలలో ఒక వీడియోలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించగా, జర్మనీకి చెందిన ఓ వార్తా సంస్థ దాన్ని తాజాగా బయటపెట్టింది. తాను టిక్‌టాక్ కోసం బిడ్డింగ్ వేయలేదని, దాన్ని కొనుగోలు చేయాలనే ఆసక్తి లేదని మస్క్ తెలియజేశారు. తనకు కంపెనీలను కొనుగోలు చేయడం కంటే నెలకొల్పడం అంటేనే ఎక్కువ ఇష్టమని మస్క్ ఈ సందర్భంగా అన్నారు.టిక్‌టాక్‌ను 2017లో భారత్ సహా పలు దేశాలు నిషేధించిన విషయం విదితమే. అమెరికాలోని కొన్ని రాష్ట్రాల్లో కూడా దీని వినియోగంపై ఆంక్షలు విధించారు. చైనా యాజమాన్యాన్ని వదులుకోకపోతే నిషేధం ఎదుర్కోవాల్సిందేనని అమెరికా ప్రతినిధుల సభ ఇటీవల తీర్మానించింది. అనంతరం టిక్ టాక్ మాతృసంస్థ బైట్‌డ్యాన్స్‌కు అమెరికా సుప్రీం కోర్టు కూడా డెడ్‌లైన్ విధించింది.సంస్థ జాయింట్ వెంచర్‌లో అమెరికాకు 50 శాతం వాటా ఇస్తే దానికి ప్రయోజనం చేకూరేలా నిర్ణయం తీసుకుంటానని ట్రంప్ పలు మార్లు పేర్కొనడమే కాక అధికారంలోకి వచ్చిన తర్వాత 75 రోజుల్లోగా టిక్‌టాక్‌ను అమ్మివేయాలంటూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై కూడా సంతకం చేశారు. దీంతో ఆయన సన్నిహితుడైన మస్క్‌కు దీన్ని విక్రయించాలని సంస్థ యాజమాన్యం ప్రయత్నిస్తోందని వార్తలు వచ్చాయి.

# బీసీ జనాభా తగ్గించి చూపడంపై రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి:

## తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కేటీఆర్ సమావేశం

## బీసీల జనాభాను ఐదున్నర శాతం తగ్గించి చూపించారని విమర్శలు

## బీసీ జనాభా గణనపై రీ సర్వే చేపట్టాలని డిమాండ్



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ భవన్ లో తమ పార్టీలోని బీసీ నేతలతో సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇటీవల తీసుకువచ్చిన కులగణన సర్వే నివేదికలో బీసీ జనాభాను ఐదున్నర శాతం తగ్గించి చూపించారని ఆరోపించారు. దాదాపు 22 లక్షల మందిని లేనట్టుగా చూపించారని మండిపడ్డారు. బీసీ జనాభాను తగ్గించి చూపడంపై సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కులగణన పూర్తిగా తప్పుల తడక అని, అశాస్త్రీయం అని విమర్శించారు. కులగణన చిత్తు కాగితంతో సమానమని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్సీ తగలబెట్టాడని వెల్లడించారు. బీసీ జనాభాపై రీ సర్వే చేసి లెక్కలు తేల్చాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కులగణనలో కేసీఆర్, కేటీఆర్ పాల్గొనలేదని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దారారమ్ గ్రామంలో వ్యక్తి అదృశ్యం

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 9 తెలంగాణ వీణ**



లింగాల మండల పరిధిలోని ధరారామ్ గ్రామానికి చెందిన పల్ల గొర్ల సత్యం(40).

అదృశ్య మైనట్లు లింగాల ఎస్సై ఏ నాగరాజు యాదవ్ తెలిపారు. ఆదివారం భార్య ఇందిరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. భార్య తెలిపినా వివరాల ప్రకారం ఫిబ్రవరి 6వ తేదీ రోజు ఇంట్లో చిన్నపాటి గొడవ జరగడంతో తన భర్త ఇంటి నుండి వెళ్లిపోయాడని ఇంతవరకు తిరిగి రాలేదని అమే ఫిర్యాదులో పేర్కొన్నది.ఇట్టి విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు

# సమీకృత సంక్షేమ బాలుర గృహ సముదాయములో రాత్రి బస చేసిన అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

## విద్యార్థుల కోసం స్వయంగా ఆలూ కుర్మా, పాయసం తయారు

**కరీంనగర్ తెలంగాణ వీణ**

నగరంలోని ముకరంపురలో గలసమీకృత సంక్షేమ బాలుర గృహ సముదాయము లో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి ఆదివారం రాత్రి బస చేశారు. విద్యర్థులకు అందిస్తున్న ఫుడ్ మెనూ, వంటశాలను పరిశీలించారు. విద్యార్థుల కోసం స్వయంగా వంట చేశారు. ఆలూ కుర్మా, సేమియా పాయసం చేసి విద్యార్థులకు వడ్డించారు. వారితో కలిసి భోజనం చేశారు. విద్యాభోదనపై విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. సంక్షేమ వసతి గృహాల అధికారులు నెలకు ఒకసారి హాస్టల్, రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించాలని సూచించారు. తనిఖీలు చేయడం వల్ల పిల్లలకు మనోధైర్యం పెరుగుతుందని, ఏ సౌకర్యాలు అవసరమో తెలుస్తుందని అన్నారు.

నూతన మెనూ ప్రకారం భోజనం తయారు చేసేందుకు నాణ్యమైన వస్తువులను వినియోగించుకోవాలని సూచించారు. బాలుర గృహంలో కేర్ టేకర్ లు భోజనం వండే సమయాలలో, విద్యార్థులు భోజనం చేసే సమయాలలో కిచెన్ షెడ్, డైనింగ్ హాల్ లలో ఉండాలని సూచించారు. వంట వండే సిబ్బంది చూసి శుభ్రతతో ఉండాలని సూచించారు. డైనింగ్ హాల్ , కిచెన్ షెడ్ పరిశుభ్రత పాటించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే విద్యార్థులు నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చని, సదుపాయల కోసం సూచనలు చేయవచ్చని విద్యార్థులకు సూచించారు.అనంతరం బాలుర వసతిగృహంలో విద్యార్థులతో కలిసి హాస్టల్లోనే నిద్రించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ ఈడి నాగార్జున, జిల్లా యూత్ కోఆర్డినేటర్ రాంబాబు పాల్గొన్నారు.

# నూతన భవనాన్ని ప్రారంభించిన ఎంపీ

**కృష్ణ తెలంగాణ వీణ**

ఉమ్మడి మాగనూర్, క్రిష్ణ మండలల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ నూతన భవనాన్ని ఆదివారం మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు ఎంపీ డీకే అరుణమ్మ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి , పి ఎస్ ఎస్ అధ్యక్షులు వెంకట రెడ్డి , ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి కొండయ్య , జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, రవికుమార్, బలరాం రెడ్డి, ఆనంద్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ లు ,రైతులు మరియు ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# తాపీ మేస్త్రీల్ల సమస్యల పరిష్కారం కై అహర్నిశలు కృషి చేస్తా.

## తాపీ మేస్త్రీల్ల సంఘం అధ్యక్ష స్థానానికి పోటీ అభ్యర్థి మర్క సాంబయ్య.

**తొర్రూరు 09 ఫిబ్రవరి ,(తెలంగాణ వీణ)**



తొర్రూర్ మండల తాపీ మేస్త్రీల సంఘం అధ్యక్షుడిగా నన్ను గెలిపిస్తే కార్మికుల సమస్యల పరిష్కారం కై శక్తివంచన లేకుండా అహర్నిశలు కృషి చేస్తానని తాపీ మేస్త్రీల సంగం అధ్యక్ష స్థానానికి పోటీ చేస్తున్న అభ్యర్థి మర్క సాంబయ్య అన్నారు. ఆదివారం తొర్రూరు పట్టణ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సాంబయ్య మాట్లాడుతూ ప్రభుత్వాలు నిర్మాణం చేసే పెద్ద పెద్ద భవనాల కాంట్రాక్ట్ పనులను సివిల్ కాంట్రాక్టర్లకు అప్పజెప్పకుండా తాపీ మేస్త్రీలు గా కొనసాగుతున్న వారికే లైసెన్సులు ఇచ్చి వారితోనే పని చేయించే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టి... తాపీ మేస్త్రీల అభివృద్ధికి ప్రభుత్వాలు తోడ్పాటు అందించాలని అన్నారు. సోమవారం నిర్వహించే తొర్రూరు మండలం తాపీ మేస్త్రీల సంఘం ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటు నాకు వేసి గెలిపించాలని తాపీ మేస్త్రి లను కోరారు.

# డ్రాప్ అవుట్ కాకుండా పిల్లలను పాఠశాల పంపించండి

## గౌరిడిపల్లి ఉన్నత పాఠశాల జిహెచ్ఎం సుధాకర్ రెడ్డి

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 9 తెలంగాణ వీణ**

తెలకపల్లి మండల పరిధిలోని గౌరిడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొందరు పదవ తరగతి విద్యార్థులు. 9వ తరగతి విద్యార్థులు. మధ్య మధ్యలో బడికి రాకుండా పనులు చేస్తుండడంతో వారి దగ్గరికి గౌరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిహెచ్ఎం సుధాకర్ రెడ్డి. ఉపాధ్యాయులు తిరుమలేష్ మరియు ఉపాధ్యాయ బృందం కలిసి లింగాల మండల పరిధిలోని దత్తారం కోమటికుంట గ్రామాలను సందర్శించి తల్లిదండ్రులతో మాట్లాడడం జరిగింది. పిల్లలు వ్యవసాయ పొలంలో పనిచేస్తుండగా వారి దగ్గరికి వెళ్లి పిల్లలను పనిలో పెట్టుకో రాదని యజమానులకు సూచించారు. 14 సంవత్సరాలలోపు పిల్లలు పాఠశాలలో ఉండాలి కానీ బడిబయట ఉండరాదరి తల్లిదండ్రులకు సూచించారు. డ్రాపోర్టు కాకుండా పిల్లలను తల్లిదండ్రులు రెగ్యులర్గా పంపించాలని కోరారు.

# మాజీ ఎం.పీ.పీ సూర్య ప్రతాప్ గౌడ్ జన్మదిన శుభ సందర్బంగా శివ స్వాములకు అన్నదానం.

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 9 తెలంగాణ వీణ**

పెద్దకొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ జన్మదినం ఫిబ్రవరి 10 వ తారీఖు సందర్బంగా వెన్నచర్ల గ్రామ నాయకులు ఎండీ నిరంజన్, ఎండీ ఖాజా, ఎండీ ఇంతియాజ్‌లి గార్లు కలసి శివ స్వాములకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సింగిల్ విండో డైరెక్టర్ డి బాలస్వామి, విశిష్ట అతిథులుగా మాజీ ఎంపీటీసీ డి. రవికుమార్,గంట్రావుపల్లి మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య, గ్రామ నాయకులు వి.భాలింగా చారి, జి నాగేంద్రం హాజరయ్యి వారికి బిక్ష పెట్టి సేవ చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో అన్నదాతలు ఎండి నిరంజన్, ఎండి ఖాజా,ఎండి ఇంతియాజ్,ముచ్చపోతు .శంకర్,ఇరుగదిండ్ల మల్లేష్, మద్దని సాయి, ఎస్ తిరుపతయ్య తదితరులు కలసి శివ స్వాములకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని వారికి బిక్ష నిర్వహించడం జరిగింది.



# లింగాల మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుల సమావేశం

## ఈనెల 11వ తేదీ రాయవరంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 9 తెలంగాణ వీణ**



లింగాల మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం తేదీ 11 న మంగళవారం ఉదయం 10:00 గంటలకు నిర్వహించడం జరుగుతుంది. ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులుగా అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గువ్వల బాలరాజు విచ్చేస్తున్నారు. కావున మండలంలోని అన్ని గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు విచ్చేసి సమావేశాన్ని విజయవంతం చేయగలరు.తేది 11-02-2025 మంగళవారం సమావేశపు స్థలం రాయవరం సమయం: ఉదయం 10:00 గంటలకు

# ఈనెల 12 నుంచి ఆదివాసులకు రాజకీయ శిక్షణ తరగతులు

## జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టరు శ్రీనివాస్ రాథోడ్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 9 తెలంగాణ వీణ**



రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఆదివాసులకు రాజకీయ శిక్షణ తరగతులను ఈ నెల 12 13 14 తేదీలలో కొల్లాపూర్ లోని కృష్ణ పరివాహక ప్రాతం అయినటువంటి సోమశిలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నారు ఇట్టి కార్యక్రమానికి భాధ్యత వహించాల్సిందిగా అచ్చంపేట తాలూకా నుంచి మన అచ్చంపేట ఎంఎల్ఏ చిక్కుడువంశీ కృష్ణ ఆదేశాల మేరకు మన నాగర్ కర్నూల్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టరు శ్రీనివాస్ రాథోడ్ ని అచ్చంపేట అసెంబ్లీ కో ఆర్డినేటర్ గా మహబూబ్ నగర్ జిల్లా ఏస్ టి సెల్ నాయకులు లింగం నాయక్‌లి మరియు నాగర్ కర్నూల్ జిల్లా ఎస్ టీ సెల్ అధ్యక్షుడు హనుమంత్ నాయక్‌లి పత్రాన్ని డాక్టరు శ్రీనివాస్ రాథోడ్ కి అందజేశారు.

ఈ కార్యక్రమానికి సచిన్ రావ్ సిడబ్ల్యుసి మెంబర్ ఏఐసీసీ కార్యదర్శి,కొప్పుల రాజు ఏఐసీసీ కార్యదర్శి ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ చైర్మన్,రాహుల్ బాల్ ఏఐసీసీ మెంబర్ ఆదివాసీ ఆల్ ఇండియా కో ఆర్డినేటర్అందరు ప్రముఖులు పాల్గొంటున్నారు కావున ఆదివాసి బిడ్డలు ఈ శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మనవి.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ,
లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 9 :**

చిన్ననాటి స్నేహితులు ఒక్కటిగా కలిశారు. చిన్ననాటి మధుర స్మృతులను నెమరు వేసుకుంటూ ఉచ్చుహహంగా ఉల్లాసంగా గడిపారు. శామీర్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999-2000 విద్యా సంవత్సరం లో 10వ తరగతి పూర్తి చేసిన నాటి స్నేహితులు లియోనియా వేదికగా ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ముందుగా విద్యా బుద్ధులు నేర్పించిన కృష్ణారెడ్డి, వినల్, రవి, అనురాధ, పుష్పలత, పద్మ, శ్రీరాములు, కృష్ణ గురువులకు చిరు సన్మానం చేసి గురు భక్తిని చాటుకున్నారు. చదువుకున్న రోజుల్లో చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.



# మెట్రో కనెక్టివిటిని దెబ్బతీసే తార్నాకలోని బస్ షెల్టర్లను తరలించొద్దు

**తెలంగాణ వీణ/తార్నాక:**

తార్నాక జంక్షన్కు ఇరువైపుల ఉన్న ఆర్టీసి బస్ షెల్టర్లను అక్కడి నుంచిదూరం వరకు తరలించొద్దనీ ఆర్టీసి ప్రయాణీకులు, మెట్రో రైల్ ప్రయాణీకులు, స్థానికులు అంటున్నారు. తార్నాక జంక్షన్(సిగ్నల్ ఓపెన్) పునరుద్దరణలో భాగంగా అధికారులు లాలాపేట వైపు, ఇటు ఓయూ క్యాంపస్ వైపు ఉన్న బస్ షెల్టర్లను కొంత దూరం వరకు తరలించాలనీ ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రయత్నాలను విరమించుకోవాలనీ అంటున్నారు. ఎందుకంటే ప్రస్తుతం ఉన్న ఆర్టీసి బస్ షెల్టర్లు మెట్రో రైల్ స్టేషన్కు వాకబుల్ డిస్టెన్స్లోనే ఉన్నాయి. ఉన్న బస్ షెల్టర్లను దూరం చేస్తే మెట్రో ప్రయాణీకుల కనెక్టివిటి దెబ్బతింటుందన్నారు. దీంతో పాటుగా తార్నాక చౌరస్తాకు ఇరువైపులు ఉన్న హాస్పిటల్స్కు, ఇతర వ్యాపార సముదాయాలకు వెళ్లే వారికి దూర భారం అవుతుందన్నారు. కావునా అధికారులు పునరాలోచించి ప్రస్తుతం ఉన్న ఆర్టీసి బస్ షెల్టర్లను బస్ బేలుగా అభివృద్ధి చేయాలనీ కోరుతున్నారు. ప్రయాణీకులకు ఇబ్బంది లేకుండా అవసరమైతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలంటున్నారు.

# కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి నీ కలిసిన బిజెపి జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న..

**తెలంగాణ వీణ/తార్నాక:**

రాష్ట్ర కార్యాలయంలో బిజెపి నాయకులు రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి, ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్, మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్ ని మర్యాదపూర్వ కలిసి శుభాకాంక్షలు చెప్పడం జరిగింది బిజెపి జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న








# కులగణన సర్వేపై కేటీఆర్ కు మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్

**తెలంగాణా వీణా హైదరాబాద్**

తెలంగాణలో కులగణన సర్వే పాదర్శకంగా జరిగింది.కేటీఆర్ ఎలాంటి ఆధారాలు లేకుండా బిసి కులఘనన ను తప్పులు తడక అంటున్నారు.ఎంతో శాస్త్రీయంగా లక్షకు పైన సిబ్బందిని పెట్టి ఇల్లిల్లు పరిశీలన చేసి ఘనన చేయడం జరిగిందని టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పత్రిక ప్రకటనలో తెలిపారు.తెలంగాణలో కులగణన సర్వే పాదర్శకంగా జరిగిందన్నారు. కేటీఆర్ ఎలాంటి ఆధారాలు లేకుండా బిసి కులఘనన ను తప్పులు తడక అంటున్నారు. ఎంతో శాస్త్రీయంగా లక్షకు పైన సిబ్బందిని పెట్టి ఇల్లిల్లు పరిశీలన చేసి ఘనన చేయడం జరిగింది.కులఘనన దేశానికే ఆదర్శంగా చేపట్టా మని . కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే భరించలేక కేటీఆర్ ఏదేదో మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ ఆదేశాలనుసారం కులగణన సర్వేను కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పంతో పూర్తి చేసిందన్నారు. కులగణన సర్వేపై కేటీఆర్ వ్యాఖ్యలను బీసీ సమాజం క్షమించదన్నారు.1931 తర్వాత కులఘనన జరిగింది ఇది బీసీ లకు ఎంతో మేలు జరుగుతుంది. పక్కాగా పకడ్బందీగా కులఘనన ను దేశంలోనే మొదటిసారి చేసిన ఘనత మా కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు.2014 లో సమగ్ర కుటుంబ సర్వే చేసి కనీసం ఆ లెక్కలను కూడా బయటకు చెప్పలేని అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు మాట్లాడడం అవివేకంమన్నారు.బీసీలకు న్యాయం జరుగుతుంటే కేటీఆర్ భరించలేక పోతున్నారని,కులగణన సర్వేలో పాల్గొనని కేటీఆర్, ఆయన కుటుంబ సభ్యులు రీ - సర్వే గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.బలహీనవర్గాల గురించి కేటీఆర్ మాట్లాడటం హాస్యాస్పదం.గా ఉంద న్నారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్- బీజేపీ లోపాయికారి ఒప్పందం.కుదిర్చ రని ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేయడానికి బిఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు కరువ య్యారని.పార్లమెంట్ ఎన్నికల్లో మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరోక్షంగా బీజేపీకి మద్దతిస్తున్న బిఆర్ఎస్ కులఘనన దేశానికే ఆదర్శంగా చేపట్టము.. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే భరించలేక కేటీఆర్ ఏదేదో మాట్లాడుతున్నారని మహేష్ పత్రిక ప్రకటన లో వివరించారు.

# స్వదేశీ వస్తువుల మేళా మూలం సంత- లింగం





**తెలంగాణ వీణ/తార్నాక:**

సేంద్రీయ వ్యవసాయాన్ని, వ్యవసాయ ఉత్పత్తులను ప్రమోట్ చేయడం కోసం గ్రామభారతి ఎంతగానో కృషి చేస్తుందని గ్రామభారతి ప్రాంత ఉపాధ్యక్షులు పూటుకూరి లింగం అన్నారు. ఈ మేరకు శనివారం తార్నాకలోని మర్రి కృష్ణా హాల్లో 9వ మూలం సంతను ఏర్పాటు చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి దాదాపు 70 మందికి పైగా రైతులు, చేతి వృత్తుల వారు ఈ మూలం సంతలో తమ ఉత్పత్తులతో స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయదారులకు మార్కెట్ సదుపాయన్ని కల్పించడమే దీనికి ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. వ్యవసాయ. గోఆధారిత, సేంద్రీయ ఆర్గానిక్ ఉత్పత్తులు, చేతి వృత్తుల వస్తువులను ప్రజలందరికి అందుబాటులోకి తీసుకురావడానికి ఎ తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఈ మూలం సంతలను ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఆరోగ్య అభిలాషులు, వ్యవసాయ ప్రేమికులు ఈ సంతలను ఆదరించాలనీ కోరారు. ఈ మూలం సంతలో ఆర్గానిక్ మిల్లెట్ ఉత్పత్తులు ఐస్ క్రీమ్, ఫిజ్జా వంటి ప్రత్యేక ఉత్పత్తులు, వస్తువులు, దవా చాయ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో గ్రామభారతి అధ్యక్షురాలు సూర్యకళ, ప్రధాన కార్యదర్శి మోహన్, రాఘవేంద్ర తదితరులున్నారు.

# సూరారం ఉమామహేశ్వర ఆలయంలో శివస్వాముల మహా పడి పూజ

**తెలంగాణ వీణ కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారంలోని ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త ముద్దాపురం మదన్ గౌడ్ సహకారంతో ఆదివారం అంగరంగ వైభవంగా ద్వాదశ జ్యోతిర్లింగాల మహా శివ పూజలు ప్రధాన గురుస్వామి చంద్రప్రకాష్ (చందు గురుస్వామి) ఆధ్వర్యంలో నిర్వహించారు.ద్వాదశ జ్యోతిర్లింగాల మహా శివ పూజ కార్యక్రమానికి ముద్దాపురం దేవి దత్, వివిధ సన్నిధానాల నుంచి గురుస్వాములు, శివ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భజనలు చేసి భక్తి పారవశ్యంలో మునిగితేలారు. శివ స్వాముల శివ నామస్మరణతో సురారం ఉమామహేశ్వర స్వామి ఆలయం మారుమ్రోగింది. ఈ సందర్భంగా చందు గురుస్వామి ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రాముఖ్యతలు విశిష్టతలను గురించి వివరించారు.శివుడు, శంకరుడు,పరమేశ్వరుడు, రుద్రుడు, భోలేనాథ్, ముక్కంటి ఇలా ఎన్ని పేర్లో ఆ జంగమయ్యకు అని, చేతిలో శూలం.. మెడలో సర్పం, పులిచర్మం కట్టుకుని ఒళ్లంతా బూడిద పూసుకుని ఎప్పుడూ ధ్యానంలో మునిగిపోయే ఆదియోగి అణువణువుకు ఓ చరిత్ర ఉందని పురాణాలు చెబుతున్నాయని , శివుడు ఆద్యంతాలు లేని వాడు, అతిశయించువాడు రూపాతీతుడని, శివుడు



జననమరణాలుకు అతీతుడని, కాలతీతుడు అనగా కాలమునకు వశము కానివాడని, అందుకే సదాశివుడు అంటామని గురుస్వాములు తెలిపారు. శివుడి మూర్తి రూపంలో, లింగ రూపంలోనూ పూజిస్తామని, కానీ లింగ రూపమే అందులో ప్రధానమైందిగా భావిస్తామని, ప్రతి లింగంలో శివుని జ్యోతి స్వరూపం వెలుగుతుందని నమ్మకంతో ద్వాదశ జ్యోతిర్లింగాలు అని పిలువబడే పన్నెండు లింగాలు అత్యంత ముఖ్యమైనవిగా అనాది నుండి భావిస్తున్నారని గురుస్వాములు వివరించారు. ద్వాదశ జ్యోతిర్లింగాలు శివజ్యోతి ప్రతిరూపాలు, మహిమాన్వితాలని, ప్రతి హిందువుకి జీవిత కాలంలో ఏదో ఒక రోజు జ్యోతిర్లింగాలను దర్శించుకోవాలనే కోరిక ఉంటుందని, జోతిర్లింగము అంటే లింగం రూపంలో శివుడిని ఆరాధించే ప్రదేశమని, ఒక నమ్మకం ప్రకారం శివుడు ఉత్తరా నక్షత్రాణ ఒక రాత్రి ఈ భూమిపై అవతరించారని శివపురాణంలో చెబుతుందన్నారు. ఈ పూజలో నల్లగుట్ట సోమేశ్ యాదవ్ గురుస్వామి, చింతల్ జంగయ్య గురుస్వామి, మచ్చ బొల్లారం రవి గురుస్వామి, దుండిగల్ నుండి వీరేషం, శ్రీశైలం, రవి గురుస్వాములు, దేవేందర్ నగర్ హనుమంత్, బివి. రెడ్డి గురుస్వామి, బహదూర్ పల్లి భాస్కర్ గురుస్వామి, సన్నిధాన గురుస్వాములు రాజశేఖర్ చారి, ఎల్లం, వసంత్ రెడ్డి, వెంకటేష్, వీరేషం, శంకర్ రెడ్డి, శివ దీక్ష స్వాములు, శివ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నైన్లోనిపల్లి మైసమ్మ ను దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రాకాసి రవీందర్ రెడ్డి

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 9 తెలంగాణ వీణ**

నాగర్ కర్నూలు జిల్లాలోని ప్రతి ఆదివారం జరిగే నాయినొని పల్లి మైసమ్మ దేవత ను చిన్న కారుపాముల గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాకాసి రవీందర్ రెడ్డి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తుందని అందులో కొల్లాపూర్ నియోజక వర్గ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు చొరవతో మైసమ్మ ఆలయం దగ్గర భక్తుల కోసం గదులు నిర్మాణం కు నిధులు మంజూరు చేశారని వారు అన్నారు. ఇంకా నాలుగు సంవత్సరాల కాలంలో ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు గ్రామాలలో ఉన్న దేవాలయాలు అభివృద్ధితో పాటు గ్రామాల అభివృద్ధి దిశగా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కృషి చేస్తారని తెలిపారు.

# ఆర్థిక సహాయం అందజేసిన మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి

**తెలంగాణ వీణ వలిగొండ మండలం ఫిబ్రవరి 09**


యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని మొగిలిపాక గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ నాయకులు గుండె పూరి రాజయ్య అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి ఆదివారం రోజున పార్థివదేహానికి నివాళులర్పించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భీమనబోయిన బిక్షపతి, మాజీ ఎంపీటీసీ మొగిలిపాక రమేష్, మాజీ ఉపసర్పంచ్, భీమనబోయిన నరసింహ, మాజీ పాలక సంఘం చైర్మన్ కొండమీది సురేందర్, జడిగే మహేష్, మొగిలి పాక పెంటయ్య, గుండె పూరి గణేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# యోగా విద్యార్థులకు టీ షర్ట్స్ అందజేసిన కడవేరి పాండు

**తెలంగాణ వీణవలిగొండ మండలం ఫిబ్రవరి 09**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆదివారం రోజున గోకారం యోగ విద్యార్థులకు 100 టీషర్ట్స్ అందజేసిన కడవేరి పాండు. కార్యక్రమంలో ఆది యోగ పరమేశ్వర, యోగ గురువు రాధారపు మల్లేశం, చెరుక దానయ్య విద్యార్థులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కొండూరు భాస్కర్ గౌడ్

**తెలంగాణ వీణవలిగొండ మండలం ఫిబ్రవరి 09**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని 12వ వార్డు కు చెందిన దబ్బటి స్వామి మరణించడం జరిగినది. ఈ విషయం తెలుసుకున్న వలిగొండ వ్యాపారవేత్త కాంగ్రెస్ నాయకులు భాస్కర్ మెడికల్ యజమాని కొండూరు భాస్కర్ గౌడ్ ఆదివారం రోజునదబ్బటి స్వామి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప కాలనీవాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసుల వెంకన్న, కొండూరు సాయి, కాలనీవాసులు కూర రవి, గంగాపురం నారాయణ, కూర శ్రీనివాస్, కుసంగి శ్రీనివాస్, కూర వెంకటేష్, గంగరాజు సాయిలు, బోనగిరి యాదగిరి, రామ్ రెడ్డి, రాగాల శేఖర్ నానంచర్ల రమేష్, పబ్బు లింగస్వామి, పెద్దగోని లింగం, లగ్గోని రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# తుర్క యంజాల్ లో ఘనంగా బాల యేసు మహోత్సవం

**ఇబ్రహీంపట్నం 09 ఫిబ్రవరి తెలంగాణ వీణ**

రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని బాల యేసుపుట్టిన రోజు మహోత్సవంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తుర్కయంజాల్ లోని కమ్మగూడ పరిధిలోని బాల యేసు చర్చి ఉత్సవాలలో స్థానిక ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి ప్రముఖులు ఎక్స్ కౌన్సిలర్ కాకు మాను సునీల్ పూల ఆంటోనీ జయరాజ్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక్కడ స్థానిక ప్రజలు ఈ బాల యేసును నమ్ముకొని గత ఎన్నో సంవత్సరాల నుంచి ఉత్సవాలు నిర్వహిస్తున్నారని ఈ ఉత్సవాలలో ఒక తుర్కయంజాల్ భక్తులే కాకుండా చాలా ప్రాంతాల ప్రజలు వచ్చి బాల యేసు క్రీస్తు ఉత్సవాలలో పాల్గొంటారని అన్నారు ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరారు మున్సిపాలిటీ లో పండగ వాతావరణం నెలకొంది

# ఆలేరు అభివృద్ధి నా ధ్యేయం - ఆలేరు ఎమ్మెల్యే

**తెలంగాణ వీణ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 09**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆదివారం రాజపేట మండల కేంద్రంలో ఎన్.కే,కన్వెన్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ముఖాముఖి కార్యక్రమంలో బీర్ల ఐలయ్య ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా విచ్చేశారు.రాబోయే రోజుల్లో రాజపేట మండలానికి సాగునీరు అందించే దిశగా అడుగులు ముందుకు వేస్తున్నాని మండలంలో ఉన్న సమస్యలను పుష్కరిస్తానని రాబోయే రోజుల్లో సంక్షేమ పథకాలు,ఆరు గ్యారంటీలో, పూర్తిస్థాయిలో అందిస్తామని ప్రజలను కొన్ని పార్టీలు అయోమయాన్ని గురి చేస్తున్నా యని రాజపేట మండలం ఒక క్రమశిక్షణ గల నాయకత్వంతో ముందుకు వెళ్తున్నామని ఏదేమైనా ఆలేరు అభివృద్ధి నా ఆకాంక్ష అని ఈ సందర్భంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# హరి హర త్రిశక్తి క్షేత్రంలో 12 వార్షిక బ్రహ్మోత్సవాల్లో9వ రోజు

**తెలంగాణ వీణవలిగొండ మండలం ఫిబ్రవరి 09**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంసహస్ర శ్రీ యాగసహిత 12వ వార్షిక బ్రహ్మోత్సవం సందర్భమున ఆదివారం (ద్వాదశి) ఉదయం ముగ్గురమ్మల మూలమూర్తులకు సహస్ర కలశాభిషేకం,పెరినీనాట్యం చెగోమ్మాపవన్ బృందంచే అలంకారము ప్రదోష కాలార్చన, చతుషష్టి పూజ, వేదస్వస్తి, రాజోపచారములు, హారతి, మంత్రపుష్పం, ఏకాంతసేవ

తీర్థప్రసాద వితరణ వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో బిన్నూరి గోపాలకృష్ణ, కమలాకర్, డాక్టర్ శ్రీనివాస్ గుప్తా ,అనురాధ, మనోహరి ,దత్తాత్రేయ శర్మ ,కృష్ణ కాంత్ ,రాకేష్ లోకనాథ్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మార్నింగ్ వాకర్స్ ని కలిసిన బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమురయ్య,

**తెలంగాణ వీణఫిబ్రవరి 9**

బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి , టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లు ఆదివారం కరీంనగర్లోని ఎస్ఆర్ఆర్ కాలేజీలో మార్నింగ్ వాకర్స్ ను కలిసి, జరగబోయే ఎన్నికల్లో బిజెపికి సపోర్ట్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రులు , ఉద్యోగ ఉపాధ్యాయులు నుండి మంచి రెస్పాన్స్ వస్తుందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ లకు అవకాశం ఇస్తే వాళ్లు ఏమి చేయలేదనే భావన పట్టబద్రుల్లో, టీచర్స్ లో ఉందన్నారు. అధికారంలో లేకపోయినా ఇక్కడ పట్టభద్రుల, విద్యారంగా , ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల కోసం కొట్లాడింది బిజెపి యే అన్నారు.అందుకే పట్టభద్రులు టీచర్స్ బిజెపి వైపు చూస్తున్నారన్నారు. పట్టభద్రులు టీచర్స్ బిజెపి పట్ల చూపుతున్న ఆదరణ విశ్వాసాన్ని మరింత పెంచుకోవడానికి ప్రయత్నిస్తామన్నారు. పట్టభద్రులు, టీచర్స్ తమ మొదటి ప్రాధాన్యత ఓటును బిజెపికి వేసి గెలిపించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, వైద రామానుజన్ , బండ రమణారెడ్డి, పాదం శివరాజ్, ఉప్పరపల్లి శ్రీనివాస్, రాగి సత్యనారాయణ , కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సారీ ఫంక్షన్కు హాజరైన మహేందర్ రెడ్డి

**తెలంగాణ వీణఆలేరు ఫిబ్రవరి 9**


యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండలంలోని ఆదివారం కొల్లూరు గ్రామంలో కేసీఆర్ ఫంక్షన్ హాల్లో గంగరాజు రామకృష్ణ కూతురు శారి ఫంక్షన్ కు మాజీ డిసిసిబి చైర్మన్ గుంగిడి మహేందర్ రెడ్డి హాజరై ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం వెంకట పాపి రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కిష్టయ్య,నాయకులు గాజుల చంద్రయ్య,కృష్ణ,మధు, ప్రశాంత్,గోపి,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గణపతి రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవం

**తెలంగాణ వీణ,/చిన్నశంకరంపేట: ఫిబ్రవరి 9**

నేటి నుండి 11వ తేదీ వరకు చిన్న శంకంపేట మండలం సూరారం గ్రామంలోని శ్రీ గణపతి రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నేడో ప్రకటనలో తెలిపారు. 9వ తేదీన శ్రీ గణపతి పూజ, పుణ్యా వచనం అఖండ దీపారాధన, రుత్వికరణములు, రక్షాబంధనం, నల్ల పోచమ్మకు బోనాలు వంటివి జరుగును. 10న, ఉదయం రేణుక ఎల్లమ్మ అభిషేకం, మంటప స్థాపిత, దేవత విశేష పూజలు, పూర్ణాహుతి, 11:00 గంటలకు మధ్యాహ్నం శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ మహోత్సవం, ఓడి బియ్యం, కలశ ఉద్వాసన, మార్కనము, బ్రాహ్మణ మదన వచనములు, తీర్థ ప్రసాదన్న వంటి కార్యక్రమాలు జరుగును.11న, రేణుక ఎల్లమ్మ కు బోనాలు తీస్తారని ఆలయ కమిటీ తెలిపారు. ఈ వార్షికోత్సవాన్ని గ్రామంలోని ప్రముఖులు పెద్దలు అన్ని వర్గాల వారు విజయవంతం చేయాలని గౌడ సంఘం కోరారు.





# మల్లికార్జున్ నగర్ కాలనీ అధ్యక్షుడిగా మేకల యాదగిరి రెడ్డి

## శుభాకాంక్షలు తెలియజేసిన కాలనీవాసులు

**తెలంగాణ వీణమేడిపల్లి ఫిబ్రవరి 9**

మేడిపల్లి మండలం ఫిర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో స్వరాజ్ వెల్ఫేర్ అసోసియేషన్, మల్లికార్జున్ నగర్ కాలనీ అధ్యక్షుడిగా మేకల యాదగిరి రెడ్డి ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా విజయానికి సహకరించిన కాలనీవాసులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. కాలిని అభివృద్ధి కోసం నా వంతు ఎల్లవేళలా సహకరిస్తానని అని అన్నారు. ఎన్నికల భాగంగా నాకు మద్దతుగా నిలిచిన మాసయ్యగౌడ్, నాగభూషణం గౌడ్, శ్రీహరి, వెంకటేష్, రామకృష్ణ, అనిల్ రెడ్డి, మోహన్ రెడ్డి, ఏవీబీ చారి, సర్వేశ్, దర్మయ్య ఒగ్గు, బాల్‌రాజ్, శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులకు సభ్యులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు. కాలనీ నూతన అధ్యక్షుడిగా మేకల యాదగిరి రెడ్డి గెలుపొందిన సందర్భంగా కాలినివాసులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు.

# వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ దే అధికారం

**-ఎంపీ డికె అరుణ**

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 9 తెలంగాణ వీణ**

,మహబూబ్ నగర్, రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ దే అధికారం అని ఆ పార్టీ పార్లమెంటు సభ్యురాలు డికె అరుణ ధీమా వ్యక్తం చేశారు.ఆదివారం స్థానిక బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.డిల్లీలో భారతీయ జనతా పార్టీ సాధించిన విజయం గొప్ప విజయమని,ఈ విజయం దేశవ్యాప్తంగా పండుగలా చేసుకుంటున్నారని ఆమె సంతోషం వ్యక్తంచేశారు.కేజ్రీవాల్ అవినీతి అక్రమాలను పరాకాష్ట ఆయన పరాజయానికి నిదర్శనమన్నారు.ప్రధానమంత్రి నాయకత్వాన్ని డిల్లీ ప్రజలు విశ్వసించి గొప్ప విజయాన్ని అందించారని ఈ సందర్భంగా వారికి ఆమె అభినందనలు తెలిపారు.ఆరు గ్యారంటీ లంటూ అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని,కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో రోజురోజుకూ వ్యతిరేకత పెరిగిపోయిందని ఆమె విమర్శించారు.అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేందుకు జనరంజకమైన బడ్జెట్ ను నరేంద్ర మోడీ నాయకత్వంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టి ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారని,ప్రధానంగా మధ్యతరగతి కుటుంబాలను ఆదుకునేందుకు ఈ బడ్జెట్ గొప్ప వరమని,ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలు ఆదరిస్తున్నారని ఆమె అన్నారు.రాష్ట్రంలోని స్థానిక సంస్థలైన జడ్పీటీసీ,ఎంపిటీసీ,సర్పంచ్,మున్సిపల్ నిధులన్నీ కేంద్ర ప్రభుత్వానివే నని,రాష్ట్ర అభివృద్ధి మొత్తం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతుందని ఆమె అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులనే గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఇక రాష్ట్రంలో బీజేపీ హవా మొదలైందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# పట్టభద్రులకు,ప్రభుత్వానికి వారధిగా ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి-ప్రణవ్.





**ఎమ్మెల్సీ ఎన్నికల్లో 42 నియోజకవర్గాల కంటే హుజురాబాద్ నుంచి మెజారిటీ ఇస్తాం**

**- విద్యారంగ సమస్యలపై దృష్టి సారిస్తం..**

**- -మెజారిటీతో నరేందర్ రెడ్డి మండలికి వెళ్లడం ఖాయం.-**

**- -విద్యావేత్తగా సామాన్య ప్రజలకు సేవ..**

**కరీంనగర్ బ్యూరో తెలంగాణ వీణ**

పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వూట్కూరి నరేందేర్ రెడ్డి భారీ మెజారిటీతో మండలికి వెళ్లడం ఖాయమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన ఆత్మీయ సమ్మేళనం సభకు ఆయన ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి తో పాటు హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ పట్టభద్రులు ఓటును వృధా చేసుకోవద్దని,ఓటు వేసేటప్పుడు జాగ్రత్తగా వేయాలని సూచించారు.హుజరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా 13వేల పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎన్.ఎస్.యు.ఐ,యూత్ కాంగ్రెస్,కాంగ్రెస్ అనుభంద సంఘాలు పనిచేసి హుజరాబాద్ నుండి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కోరారు.42 నియోజకవర్గాలకంటే హుజురాబాద్ నుండే అధిక మెజారిటీ వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు.మండలికి వెళ్లిన తదుపరి హుజురాబాద్ నియోజకవర్గానికి విద్యారంగంపై తగిన నిధులు కేటాయించాలని కోరారు.విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అధిక ప్రాధాన్యత ఇచ్చిందని దాంట్లో భాగంగానే ఏడాది కాలంలోనే 55,000 మందికి నియామకపత్రాలను అందజేశామని తెలిపారు.54 ఏళ్ల వయసులో 54 విద్యాసంస్థలను నెలకొల్పడం ద్వారా విద్యారంగం పట్ల నరేందర్ రెడ్డికి ఉన్న శ్రద్ధ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చని తెలిపారు..లికాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని ఒక ఏడాది కాలంలోనే 55వేల ఉద్యోగాలు ఇచ్చి యువతకు భరోసా కల్పించారని పేర్కొన్నారు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో పారదర్శకంగా బదిలీలు, పదోన్నతులు జరుగుతున్నాయని గుర్తు చేశారు.. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని వెల్లడించారు.. ప్రైవేటు జూనియర్ డిగ్రీ కళాశాలలు ఎదుర్కొంటున్న ఫీజు రియంబర్స్మెంట్ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మరో రెండు నెలల్లో పరిష్కరిస్తానని వెల్లడించారు.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లైబ్రరీలను పునరుద్ధరించి ఈ లైబ్రరీగా తీర్చిదిద్దుతానని ఈ లైబ్రరీలుగా తీర్చిదిద్దుతానని తెలిపారు.. హుజురాబాద్ లైబ్రరీనీ 70 వేల రూపాయల సొంత నిధులతో శాశ్వత షెడ్డు నిర్మాణం చేపట్టినట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సత్య ప్రసన్న రెడ్డి,హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరి రాజేశ్వరి-స్వామిరెడ్డి,సింగిల్ విండో చైర్మన్ సుగుణాకర్ రెడ్డి,ఆంజనేయ స్వామి దేవస్థాన చైర్మన్ కోలిపాక శంకర్,హుజురాబాద్ మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్,హుజురాబాద్ పట్టణ,మండల మహిళా అధ్యక్షురాలు పుష్పలత,రాధ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాహుల్, సోషల్ మీడియా ఇంచార్జి రాజు,సొల్లు బాబు,లావణ్య,లక్ష్మారెడ్డి,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోస్కుల శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ సభ్యులు దండ శోభ-విక్రమ్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ రాజేంద్ర ప్రసాద్,వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,మైనారిటీ నాయకులు ఉస్మాన్ పాష,వివిధ విద్యాసంస్థల ప్రిన్సిపల్ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెపి మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ లో సంబరాలు..

**ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి చరిత్ర తిరగరాసింది**

**తెలంగాణలో కూడా రాబోయేది బిజెపి ప్రభుత్వమే...**

**కరీంనగర్ కార్పొరేషన్ ఎలక్షన్ లో ఎంఐఎం డివిజన్లో కూడా బిజెపి జెండాను ఎగరేస్తాం...**

**బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.డి ముజీబ్..**

**కరీంనగర్ తెలంగాణ వీణ**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ పర్వేజ్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీట్లు పంపిణీ చేసి , టపాసులు పేల్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా హాజరైన బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ముజీబ్ మాట్లాడుతూఢిల్లీ ఓటర్లు చారిత్రక మైన తీర్పునిచ్చారని , ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో క్రేజీ వాల్ ఆమ్ ఆద్మీ పార్టీ ప్రజల చేతిలో చావు దెబ్బతిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో జీరో స్థాయికి పడిపోయిందని , దేశంలో కాంగ్రెస్ పార్టీకి ఇక చోటు లేదని , హర్యానా మహారాష్ట్ర ఢిల్లీ ఎన్నికల తో ఈ విషయం తెలిపోయిందన్నారు. పేదల బ్రతుకులు మారాలంటే బిజెపి రావాలని, ప్రధానిమోడీ కేంద్ర ప్రభుత్వం అండతోనే ఇది సాధ్యమని ఢిల్లీ ప్రజలు భావించారాన్నారు. బ్రహ్మాండమైన మెజార్టీతో బిజెపి ని గెలిపించిన ఢిల్లీ ప్రజలకు ఈ సందర్భంగా ధాన్యవాదాలుతెలియజేస్తున్నామన్నారు. తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వ మేనని , జరుగుతున్న పట్టబద్రుల ఎన్నికల్లో కూడా బీజేపీ గెలుపు ఖాయమన్నారు .అదేవిధంగా రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా తెలంగాణలో ముఖ్యం గా కరీంనగర్లో ఎంఐఎం ఉన్నచోట్ల బిజెపి జెండా ఎగురవేస్తమనీ దీమ వక్తం చేశారు. ప్రధానంగా ఢిల్లీలో మైనార్టీ ప్రజలు, మత పెద్దలు బిజెపికి పట్టం కట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.తెలంగాణలో కూడా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన కార్పొరేషన్ మున్సిపల్ ఎన్నికల ఆయన మైనార్టీ ప్రజలు బిజెపి పార్టీని బలపరచడానికి సిద్ధంగా ఉన్నారనన్నారు. ఢిల్లీ అయినా గల్లీ అయినా బిజెపి గెలుపును ఎవరు ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ బషీరుద్దీన్, తాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి సమయుల్లా ,ఉపాధ్యక్షులు ఫయాజ్, సయ్యద్, కార్యదర్శి సాబీర్,ఫహద్, ఫైజాన్, నాయకులు రాంపాల్ సింగ్ ,అర్షద్ , శైజాద్ తదితరులు పాల్గొన్నారు

# పట్టభద్రుల ఎం.ఎల్.సి అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి సిపిఐ సంపూర్ణ మద్దతు.

## సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి.

**కరీంనగర్ తెలంగాణ వీణ**

కరీంనగర్,నిజామాబాద్, అదిలాబాద్,మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సిపిఐ నేతలు జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి కరీంనగర్ నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలోని సిపిఐ జిల్లా కార్యదర్శిల సమావేశం ఆదివారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జరిగింది. సమావేశమునకు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్, ఈ.టి. నర్సింహ లు ముఖ్య అతిథులుగా హాజరై పట్టభద్రుల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నరేందర్ రెడ్డి కి మద్దతు రాష్ట్ర పార్టీ నిర్ణయించిన విషయాన్ని తెలియజేశారు. పార్టీ నిర్ణయం ప్రకారం పట్టభద్రుల నియోజకవర్గంలో ఉన్నటువంటి పార్టీ శ్రేణులతో పాటు పట్టబద్రులందరినీ కలిసి నరేందర్ రెడ్డి ని గెలిపించడం కోసం పార్టీ నాయకత్వం కృషి చేయాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే తన గెలుపు కోసం సిపిఐ సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి సిపిఐ కార్యాలయానికి వచ్చి సమావేశంలో పాల్గొన్న వారిని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన రాష్ట్ర నాయకులు, జిల్లా కార్యదర్శులు గెలుపుకు హామీ ఇచ్చారు. సమావేశంలో సీపీఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి సిద్ధిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గుంటి వేణు,పెద్దపల్లి జిల్లా



కార్యదర్శి తాండ్ర సదానందం.జగిత్యాల జిల్లా కార్యదర్శి వెన్న సురేష్.మంచిర్యాల జిల్లా కార్యదర్శి.రామడుగు లక్ష్మణ్ ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి.ముడుపు ప్రభాకర్ రెడ్డి.హనుమకొండ జిల్లా కార్యదర్శి.కర్రే భిక్షపతి. నిజామాబాద్ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్.నిర్మల్ జిల్లా కార్యదర్శి ఎస్.విలాస్ తదితరులు పాల్గొన్నారు

# మందుల దుకాణంలో దొంగతనానికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

## ఇరవై నాలుగు గంటల్లోనే చాకచక్యంగా దొంగను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా ఫిబ్రవరి ఫిబ్రవరి-09తెలంగాణ వీణ**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో గల మందుల దుకాణ సముదాయంలో దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని ఇరవై నాలుగు గంటలు గడవక ముందే పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు. ఎస్సై శ్రావణ్ కుమార్ కథనం ప్రకారం మండల కేంద్రంలోని శాస్త్రి నగర్ కు చెందిన పాత దొంగ వేముల భవాని ప్రకాష్ అలియాస్ బబ్లు ఇరవై ఏడు సంవత్సరాలు గతంలో టిఫిన్ సెంటర్ నిర్వహించేవాడని జల్సా జీవితానికి అలవాటు పడి టిఫిన్ సెంటర్ లో వచ్చిన డబ్బు సరిపోకపోవడంతో సులువుగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో దొంగతనాలు ఎంచుకొని గతంలో అనేకసార్లు జైలు జీవితం గడిపి తిరిగి వచ్చి మళ్లీ దొంగతనాలు చేసేవాడని శనివారం మండల కేంద్రంలోని శివశంకర్ మెడికల్ హాల్ లో రాత్రి సమయంలో దుకాణం మూసి ఉండడాన్ని గమనించి షట్టర్ కు వేసిన తాళం రాడ్ తో పగలగొట్టి లోపలికి ప్రవేశించి కౌంటర్లో ఉన్న ఇరవై నాలుగు వేల రూపాయలు ఒక సెల్ ఫోన్ చోరీ చేయగా చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు ఇరవై నాలుగు గంటలు గడవకముందే పూసాల రోడ్డులో మధ్యాహ్నం సమయంలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా అదుపులోకి తీసుకొని పోలీసులు తమదైన పద్ధతిలో విచారించగా దొంగతనం చేసినట్లు అంగీకరించడంతో పద్దెనిమిది వేల రూపాయలు సెల్ ఫోన్ రికవరీ చేసి కేసు నమోదు చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు..

## నిరంతరం ప్రజా సమస్యల కోసం పని చేసిన

# అమీన్ పూర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్

**అమీన్ పూర్ / తెలంగాణ వీణ:**

అమీన్పూర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా ఐదు సంవత్సరాలు అవకాశం కల్పించిన ప్రజలకు నిరంతరం రుణపడి ఉంటానని అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ అన్నారు.ఆదివారం నాడు అమీన్పూర్ మున్సిపాలిటీ మధుర నగర్ కాలనీవాసులు ఏర్పాటుచేసిన ఆత్మీయ అభినందన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కాలనీవాసులు నరసింహ గౌడ్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నరసింహ గౌడ్ మాట్లాడుతూ కాలనీ ప్రజల మౌలిక వసతుల కోసం వారి సమస్యలే లక్ష్యంగా నిరంతరం పనిచేశానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మధుర నగర్ కాలనీ సభ్యులు పలువురు నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం

## - ఎంఎల్ఏ గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్చెరు / తెలంగాణ వీణ:**

దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ లో గల మహదేవుని ఆలయంలో వంటశాల షెడ్ నిర్మాణ పనులకు ఆదివారం ఉదయం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, ప్రతాప్ గౌడ్, కొమరగూడెం వెంకటేష్, మల్లేష్ యాదవ్, శ్రీరాములు, శంకర్, ఆలయ కమిటీ సభ్యులు.




# ప్రజల కోసం ఎన్ని కష్టాలైనా ఓర్చి వారి సంక్షేమానికి పని చేస్తా?

## ఎమ్మెల్యే శ్రీ.చింతకుంట విజయ రమణారావు

**సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఫిబ్రవరి-09తెలంగాణ వీణ**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్ లోని ప్రజల కోరిక మేరకు రెండు వందల డెబ్బై ఎనిమిది సర్వే నంబర్ లో ఉన్న ముప్పై గుంటల భూమిని రెండు వందల ఇరవై తొమ్మిది సర్వేనెంబర్ లోకి బదిలీ చేయడంతో ఆదివారం శాస్త్రి నగర్ వాసులు ఏర్పాటు చేసిన కృతజ్ఞత, అభినందన, ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానికుల ఇండ్ల ముందు కేటాయించబడి ఉన్న ఇట్టి స్థలాన్ని మరోచోటికి మార్చుతానని గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు చర్యలు తీసుకోవడం జరిగిందని చెప్పారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడమే తన విధానమని ఆయన స్పష్టం చేశారు. శాస్త్రి నగర్ లో రెండు కోట్లతో అభివృద్ధి పనులను దశలవారీగా చేపట్టడం జరుగుతుందని చెప్పారు. రెండు వందల డెబ్బై ఎనిమిది సర్వే నంబర్ లోని స్థలాన్ని ప్రజా అవసరాల కోసమే వినియోగించడం జరుగుతుందని స్పష్టం చేశారు. మాజీ సర్పంచ్ సాయిలు పద్మ, మార్కెట్ కమిటీ మాజీ సాయిరి మహేందర్ దంపతుల ఆధ్వర్యంలో శాస్త్రి నగర్ వాసులు ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ప్రజల కష్టాలను తమ కష్టంగా భావించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పనితీరుకు ఆకర్షితులై శాస్త్రి నగర్ కు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం విజయ రమణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బండ రంగస్వామి, బండ నాగరాజు, బండ రాజ్ కుమార్, నక్కల రమేష్, కూకట్ల దేవేందర్, కూకట్ల తిరుపతి, బండ శ్రీనివాస్ కొమురయ్య, బండ శ్రీనివాస్ రమేష్, రేవెల్లి శివాజీ, పర్వతం శేఖర్, బండ శంకర్ తదితరులు ఉన్నారు. వీరికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మి రాజమల్లు, సాయిరి పద్మ మహేందర్, శ్రీగిరి శ్రీనివాస్, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, సమా రాజేశ్వర్ రెడ్డి, బండ గోపాల్, గందే రాజు, బండ తిరుపతి, యం డి రఫిక్, రాజయ్య, కుమార్, కిషోర్ ముస్త్యాల రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టి..స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగిద్దాం

### -చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, మొగుళ్లపల్లి మాజీ జడ్పిటిసి జోరుక సదయ్య

**తెలంగాణ వీణమొగుళ్ళ పల్లి :**

ఆరు గ్యారంటీలు..420 హామీలను ఇచ్చి..అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, మొగుళ్ళపల్లి మాజీ జడ్పిటిసి జోరుక సదయ్యలు అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఆకినపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు అధ్యక్షతన కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి చిట్యాల వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, మొగుళ్ళపల్లి మాజీ జడ్పిటిసి జోరుక సదయ్యలు హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టి..బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రతి ఒక్క కార్యకర్త చెమటోడ్చాలని పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలలో కొర్రీలను పెడుతూ..అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందకుండా చేస్తున్న ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రైతు రుణమాఫీ, రైతు బంధు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లాంటి పథకాలలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయలేదన్నారు. తూతూ మంత్రంగా గ్రామసభలు నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికలలో లబ్ధి పొందడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుయుక్తులు పన్నిందని వారు తీవ్రమైన విమర్శలు చేశారు. మహిళలకు రూ. 2500, వృద్ధులకు, వితంతువులకు రూ. 2000 ఇచ్చే పింఛన్ ను రూ. 4000



పెంచుతామని, అలాగే వికలాంగులకు రూ. 4000 ఇచ్చే పింఛన్ ను రూ. 6000 పెంచుతామని, సన్న వడ్లు పండించే రైతులకు రూ. 500 బోనస్ ఇస్తామని, విద్యార్థినీలకు స్కూటీలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పే విధంగా ప్రతి కార్యకర్త ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడి..బీఆర్ఎస్ పార్టీ గెలిస్తేనే రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పినట్లవుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న ప్రజా ఆగ్రహాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బెల్లంకొండ శ్యాంసుందర్ రెడ్డి, కొర్కిశాల మాజీ సర్పంచ్ బద్దం జయపాల్ రెడ్డి, ఆకినపల్లి మాజీ ఎంపీటీసీ బైరగాని లవయ్య గౌడ్, ఆకినపల్లి సొసైటీ డైరెక్టర్ మెట్టు వెంకటస్వామి, ఆకినపల్లి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలవేణి శ్రీనివాస్, నాయకులు సప్పిడి సంపత్, సరిగమల రాజు, సరిగమల సతీష్ మరియు గ్రామంలోని బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సూర్యోదయ వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మల్లేష్ గౌడ్

**తెలంగాణ వీణఆలేరు ఫిబ్రవరి 9**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ లో సూర్యోదయ వాకర్ అసోసియేషన్ సర్వసభ్యుల సమావేశం ఆదివారం నిర్వహించగా అధ్యక్షుడిగా మొరిగాడి మల్లేష్, ఉపాధ్యక్షుడిగా అంగిడి ఆంజనేయులు,బందెల సుభాష్, ప్రధాన కార్యదర్శిగా సంతోష్, సహాయ కార్యదర్శిగా మల్లికార్జున్,కోశాధికారిగా శ్రీశైలం, గౌరవ సలహాదారులుగా మంగ నర్సింలు,పుట్ట మల్లేష్, వెంకటయ్య, కొలుపుల హరినాథ్, విజయ్ కుమార్, నరసింహులు, జోసెఫ్, శ్రావణ్ కుమార్ ముదిగొండ శ్రీకాంత్ వెంకటేష్ లు ఎన్నికయ్యారు అనంతరం ఎన్నికైన సభ్యులకు ఎన్నికల అధికారి పూల నాగయ్య నియమక పత్రాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు తదితరు పాల్గొన్నారు.

## అచ్చంపేట నుండి లింగాలకు నైట్ ఆల్ బస్సు ఏర్పాటు చేయాలి

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 9 తెలంగాణ వీణ**

అచ్చంపేట డివిజన్ పరిధిలోని లింగాల మండల కేంద్రానికి సాయంత్రం ఐదు గంటలు దాటిందంటే అచ్చంపేట నుంచి లింగాలకు రావడానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. గతంలో అచ్చంపేట నుండి అప్పాయిపల్లి, కి నైట్ అల్ట్ బస్సు ఏర్పాటు చేసేవారు. సంవత్సరం నుంచి మండల కేంద్రానికి నైట్ అల్ట్ బస్సు లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అచ్చంపేట డిపో మేనేజర్ . మహబూబ్నగర్ ఆర్ఎం స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని లింగాల పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## కురుమ సంఘం అధ్యక్షుడిగా వీరస్వామి ఎన్నిక

**తెలంగాణ వీణఆలేరు ఫిబ్రవరి 9**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుడిగా నారీ వీరస్వామి ఏకగ్రీవంగా ఎన్నికల ఉపాధ్యక్షుడిగా సత్తయ్య సెక్రటరీగా వెంకటేష్ ఉపేందర్, కమిటీ సభ్యులు రవి స్వామి యాదగిరి 15 మంది కమిటీ సభ్యులను పెద్ద కురుమ ఆధ్వర్యంలో కడగంచి కిష్టయ్య వారికి నియమక పత్రం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కరపత్రాలఆవిష్కరణ

**తెలంగాణ వీణఆలేరు ఫిబ్రవరి 9**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజావ్యతిరేక బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 10న ఇందిరాపార్కు వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే మహా ధర్నాలు జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు కడపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు ఆలేరు మండల కమిటీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, మండల కమిటీ సభ్యులు లక్ష్మయ్య, విజయ, రమ్య, ఎలిజాబత్, హేమలత,బిక్షపతి,బాబు,లక్ష్మీ, నాయక్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## రైస్ మిల్ డ్రైవర్ల వేతనాలు పెంచాలి

### ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 9, తెలంగాణ వీణ**

హుజూర్ నగర్ పట్టణంలో లోకల్ రైస్ మిల్లుల లో పనిచేస్తున్న డ్రైవర్లకు కనీస వేతనాలు ఇవ్వాలని ఏఐటీ యూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ అన్నారు. హుజూర్ నగర్ పట్టణ లోకల్ రైస్ మిల్లుల లో .గతంలోచేసుకున్న ఒప్పంద ము ప్రకారం హమాలి డ్రైవర్ల వేత నాలు పెంచాలని పాత ఒప్పందం కాల పరిమితి గత సంవత్సరం డిసెంబర్ లో పూర్తి కావడం వల్ల నూతన ఒప్పందం చేసుకొనుట కోసం ముత్తినేని కోటయ్య రైస్ మిల్లు లో రైస్ మిల్లర్స్ యజమాన్యంతో ఆదివారం సంఘం ఆధ్వర్యంలో చర్చలు జరి పారు. చర్చల్లో వేత నాల విషయంలో ఏకభిప్రాయా నికి రాకపోవడంతో వేతనం ఒప్పంద చర్చలు వాయిదా వేశారు. ఈ సందర్భంగా ఏఐటీ యుసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న నిత్య వసర వస్తువుల ధరలకు అనుగుణంగా నూతన కూలి రేట్లు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ నాయకులు ముత్తినేని వెంకటే శ్వరరావు పొనుగుపాటి వెంకటే శ్వరరావు, చిన్నం సురేష్, భోగా ల శ్రీనివాస్ రెడ్డి, నోముల సీతా రామయ్య, విశ్వనాథం, శ్రీనివా స్, పారేపల్లి సత్యనారాయణ వెచ్చ మాధవరావు, కాసర్ల రంగయ్య, హమాలి మేస్త్రిలు లింగం ధన మూర్తి, నక్క వెంకటే శ్వర్లు, దారా వీరస్వామి దాసరి వెంకటనారాయణ, కందిబండ శ్రీనివాసు,తదిత రులు పాల్గొన్నారు



## నేడు జరిగే కేంద్ర బడ్జెట్ వ్యతిరేక ధర్నా జయప్రదం చేయండి

### ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి

**హుజూర్ నగర్ రూరల్, ఫిబ్రవరి 9, తెలంగాణ వీణ**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను నిరసిస్తూ ఫిబ్రవరి 10న , సోమవారం హైదరాబా దులో జరిగే మహాధర్నాని జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి పిలుపు నిచ్చారు. ఆదివారం హుజూర్ నగర్ లోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావే శంలో ఆమె మాట్లాడుతూ బడ్జె ట్ నిరుపేద ప్రజల వ్యతిరేకమైం దని కేవలం కార్పొరేట్లకు అను కూలమైన బడ్జెట్ గా ఉందని విమర్శించారు ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర రాజధానిలో జరిగే ఈ ధర్నా లో వేలాదిమంది కార్మి కులు, మేధావులు విద్యార్థు లు,ప్రజలు, రైతు సంఘాల నాయకులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర బడ్జెట్లో ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేం దుకు నిధులు కోత విధించార ని విమర్శించారు. అలాగే గ్రామీ ణ పట్టణ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ స భ్యులు పల్లె వెంకట రెడ్డి, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు జూల కంటి విజయ లక్ష్మి, సైద మ్మ కౌలుదార్ల రాష్ట్ర కమిటీ స భ్యులు దుర్గి బ్రహ్మం, ఐద్వా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇందిరాల త్రివే ణి ,ప్రజా సంఘా ల నాయకు లు శీలం వెంకన్న, పంగ వెంకటి తదితరులు పాల్గొ న్నారు.



## టియూడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గంగుల రాంగోపాల్

**తెలంగాణ వీణ10 ఫిబ్రవరి 2025:**

తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సీనియర్ రిపోర్టర్ గంగుల రాంగోపాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో ఆదివారం టియూడబ్ల్యూజే హెచ్ 143 మహాసభ ను నిర్వహించారు. మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ హాజరయ్యారు. యూనియన్ నూతన కమిటీ లను ఎన్నుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గంగుల రాంగోపాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు వీరితోపాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్,టెంజ్ రాష్ట్ర అధ్యక్షుడు రమణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ ఎన్నిక

**తెలంగాణ వీణవలిగొండ మండలం ఫిబ్రవరి 09**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంఐ ఎన్ టి యు సి-327 యూనియన్ సర్వసభ సమావేశం, భువనగిరి జిల్లా కేంద్రం, స్థానిక దీప్తి కన్వెన్షన్ లో, నిర్వహించడం జరిగింది. జిల్లా , డివిజన్ కమిటీ నీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి యూనియన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్, ఇనుగాల శ్రీధర్ మాట్లాడుతూ, ఆర్టిజన్ కార్మికుల సమస్యలు, ప్రభుత్వం యాజమాన్యం చొరవ వారికి తగిన న్యాయం చేయాలని వారు కోరారు. ఏ పి ఎస్ ఈబిరూల్స్ తో పాటు గ్రేడ్ల వారీగా వెంటనే పదోన్నతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. 2011 జూనియర్ లైన్మెన్ లా ఏరియర్స్ పై చర్చించి, తగిన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డిస్కాంట్ కంపెనీ అధ్యక్షులు.. సురేష్ కుమార్, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్, తులసీదాస్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బండారు శీను,... ఎన్నికైన కార్యవర్గం జిల్లా అధ్యక్షులుగా.. సుంకు సతీష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి, కుసంగి శ్రీనివాసులు, కోశాధికారి.. ఇంజ మహేష్ , వర్కింగ్ ప్రెసిడెంట్, బింగి నాగేష్ ఎర్ర బాలరాజు... డివిజన్ కార్యవర్గం అధ్యక్షులుగా.. గ్యార నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి రాపోలు రామచంద్రారెడ్డి, కోశాధికారి సాగిని రమేష్ , వర్కింగ్ ప్రెసిడెంట్ కోల మహేష్, చీఫ్ వైస్ ప్రెసిడెంట్, కలకొండ నరసింహులు, వైస్ ప్రెసిడెంట్ ఎస్ మహేష్, రాములు, రవీందర్ రెడ్డి, హరి సింగ్, పాండు, మోత్కూరి ఐలయ్య, సెక్షన్ లీడర్స్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన జనతా హృదయాలయ ఉచిత వైద్య శిబిరం. నిర్వాహకులు హనుమంత రెడ్డి. మేథిని రెడ్డిని అభినందించిన తోకల శ్రీనివాస్ రెడ్డి.

**శంషాబాద్. ఫిబ్రవరి 9. తెలంగాణ వీణ.**

రాజేంద్రనగర్ శాసనసభ నియోజకవర్గ పరిధిలోని శివరాంపల్లి ప్రజా భవన్ లో జనతా హృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఫ్రీ మెగా హెల్త్ క్యాంప్ కార్యక్రమం విజయవంతం అయింది. శివరాంపల్లి. మైలార్దేవ్ పల్లి. ప్రేమావతి పేట్. భవాని కాలనీ. అత్తాపూర్. రాజేంద్రనగర్ ఆరంఘర్. మార్కండేయ నగర్. పద్మశాలిపురం. బాబుల్ రెడ్డి నగర్ తదితర ప్రాంతాల నుండి ప్రజలు వైద్య శిబిరానికి పెద్ద ఎత్తున తరలివచ్చి చికిత్సలు చేయించుకున్నారు. ముఖ్యఅతిథిగా రాజేంద్ర నగర్ నియోజక వర్గ బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ హనుమంత రెడ్డి. చర్మ సౌందర్య నిపుణులు డాక్టర్ మేథిని రెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు . కేర్ ఆస్పత్రి . జనత హృదయాలయ ఫౌండేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో గుండెపోటు లక్షణాలు కనిపించిన వెంటనే జరిపే ప్రథమ చికిత్స సిపిఆర్ గురించి అవగాహన కల్పించారు. మారిన ఆహారపు అలవాట్లు. రోజువారి విధానాల వలన గుండెపోటు కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయని హనుమంత రెడ్డి తెలిపారు. ప్రాణహాని కలిగించే గుండెపోటు నుండి ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించడం కోసం తన వంతు సహాయంగా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి సిపిఆర్ పై అవగాహన కల్పిస్తున్నట్లు హనుమంత రెడ్డి తెలిపారు. గుండెపోటు లక్షణాలు కనిపించిన వెంటనే సిపిఆర్ చేయడం వలన మనిషి బ్రతికే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. గుండెపోటు పై అవగాహన కల్పించడానికి ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేయడం పట్ల మైలార్దేవ్పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ హనుమంత రెడ్డి ని అభినందించారు. ఇలాంటి శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రాణాంతకమైన గుండెపోటు పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం కోసం చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మల్లెల శ్రీనివాస్ రెడ్డి. గడ్డి జగన్మోహన్ రెడ్డి. మునగాల రాజిరెడ్డి. పిట్టల మధు తదితరులు పాల్గొన్నారు.




## రేషన్ కార్డుల గందర గోళం

**కృష్ణ తెలంగాణ వీణ**

కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల మంజుర్ లో ప్రజలను గందర గోళంకు గురి చేస్తోందని మండల కున్సి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు భీమ్ ఆరోపించారు.ఆదివారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడాతూ ప్రజా పాలనలో, గ్రామ సభలో దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డులు రాలేకున్న ప్రజలు మళ్ళీ ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటకు ప్రజలో గందర గోళం ఏర్పడే పరిస్థితి వచ్చిందన్నారు. ఓ వైపు కొత్త రేషన్ కార్డు మంజూరుకు బ్రేక్ వేసిందన్న, మాత్రం అలాంటి ప్రకటన చేయలేదని ప్రకటించందనిఆన్లైన్ లో కేవలం రేషన్ కార్డుల తప్పులు సవరించడానికి, యాడింగ్ మాత్రమే అవకాశం ఇచ్చారని అన్నారు.ఇలా ప్రభుత్వానికే సరైన అవగాహన లేక ప్రజలను గందర గోళనికి గురి చేయడం సరికాదన్నారు. త్వరలో కొత్త రేషన్ కార్డు మంజూరు తో పాటు ఫించన్లు పెంచి హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.



# తండేల్.. ఓ అద్భుతమన్న దిగ్గజ దర్శకుడు రాఘవేంద్రరావు

## చాలా రోజుల తర్వాత అద్భుతమైన ప్రేమకథ చూశానన్న దర్శక దిగ్గజం

## నాగ చైతన్య, సాయి పల్లవి పోటీపడి నటించారని మెచ్చుకుంటూ ట్వీట్

థాంక్స్ చెబుతూ రీట్వీట్ చేసిన చైతూనాగ చైతన్య కొత్త సినిమా 'తండేల్' అద్భుతంగా ఉందని దిగ్గజ దర్శకుడు రాఘవేంద్రరావు ప్రశంసించారు. చాలా రోజుల తర్వాత అద్భుతమైన ప్రేమకథ చూశానని ప్రశంసలు కురిపించారు. 'చాలా రోజులకు తండేల్ వంటి అద్భుతమైన ప్రేమకథ చూశా. నాగ చైతన్య, సాయి పల్లవి పోటీ పడి నటించారు. కథ.. దాని నేపథ్యం సాహసోపేతమే. షాట్ మేకింగ్‌పై దర్శకుడి శ్రద్ధ బాగుంది. గీతా ఆర్ట్స్‌కు అభినందనలు. ఒక్క మాటలో చెప్పాలంటే ఇది ఒక దర్శకుడి సినిమా..!' అంటూ ట్వీట్ చేశారు. రాఘవేంద్రరావు ప్రశంసలపై చైతూ స్పందిస్తూ.. 'మీ నుంచి ప్రశంసలు అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. థాంక్యూ సో మచ్ సర్' అంటూ రీట్వీట్ చేశారు.రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందించిన 'తండేల్' సినిమాతో చాలా రోజులకు నాగ చైతన్య హిట్ కొట్టిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని స్వయంగా చైతూనే వెల్లడించారు. హిట్ అనే మాట విని చాలా రోజులు అవుతోందని మీడియా ముందు వ్యాఖ్యానించారు. తండేల్ కథ విషయానికి వస్తే.. శ్రీకాకుళం జిల్లాకు చెందిన మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లి పాకిస్థాన్ నేవీకి చిక్కుతారు. ఆపై రెండేళ్ల పాటు పాక్ జైలులో శిక్ష అనుభవించడం, ఈ సందర్భంగా ఆయా మత్స్యకారుల కుటుంబాలలో చోటుచేసుకునే సంఘటనల ఆధారంగా కథ సాగుతుంది. తోటి మత్స్యకారులను ముందుండి నడిపించే తండేల్ గా రాజు పాత్రలో నాగ చైతన్య అద్భుతంగా నటించారు. రాజు ప్రేయసి సత్య పాత్రలో సాయి పల్లవి జీవించారు. కొన్ని సన్నివేశాలలో థియేటర్లలోని ప్రేక్షకులు కన్నీరు పెట్టుకున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

# ఓటీటీలో అప్సరరాణి అడ్వెంచర్ థ్రిల్లర్!

గ్లామరస్ పాత్రలతో క్రేజ్ తెచ్చుకున్న అప్సరరాణిఆమె ప్రధాన పాత్రగా రూపొందిన 'తలకోన'క్రితం ఏడాది థియేటర్లకు వచ్చిన సినిమా రెంటల్ విధానంలో అమెజాన్ ప్రైమ్ లో అందుబాటులోకిఓటీటీ ఫ్లాట్ ఫామ్ పై అడ్వెంచర్ థ్రిల్లర్ సినిమాలకి ఒక రేంజ్ లో క్రేజ్ ఉంది. ఈ జోనర్ లో రూపొందిన ఒక సినిమా ఈ రోజునే 'అమెజాన్ ప్రైమ్'లో అడుగుపెట్టింది... ఆ సినిమా పేరే 'తలకోన'. టైటిల్ వినగానే ఇది ఫారెస్టు నేపథ్యంలో సాగే కంటెంట్ అనే విషయం అర్థమవుతోంది. అప్సరరాణి గ్లామర్ ఈ సినిమాకి ప్రత్యేకమైన ఆకర్షణగా నిలుస్తుందనే విషయం స్పష్టమవుతోంది. క్రితం ఏడాది మార్చి 29వ తేదీన ఈ సినిమాను థియేటర్లలో విడుదల చేశారు. దేవర శ్రీధర్ రెడ్డి నిర్మించిన ఈ సినిమాకి, సుభాశ్ ఆనంద్ సంగీతాన్ని సమకూర్చాడు. ఇతర ముఖ్యమైన పాత్రలలో అజయ్ ఘోష్, అశోక్ కుమార్, విజయ్ రంగరాజు కనిపించనున్నారు. అలాంటి ఈ సినిమా, 99 రూపాయల రెంటల్ చార్జెస్ ను చెల్లించి చూసేలా అందుబాటులోకి వచ్చింది.కథ విషయానికి వస్తే... సారా ( అప్సరరాణి) తాను అనుకున్నది సాధించడంతో, ఆ సక్సెస్ ను సెలబ్రేట్ చేసుకోవడానికి ఫారెస్టు ఏరియాలోని రిసార్ట్స్ కి వెళుతుంది. అక్కడ ఒక వ్యక్తితో ఆమెకి గొడవ జరుగుతుంది. అతను డబ్బు, పలుకుబడి ఉన్న ఒక పెద్ద మనిషి కొడుకు. అందువలన అతను 'సారా'ను వెంటాడటం మొదలు పెడతాడు. ఆ అడవి నుంచి... అతని బారి నుంచి ఆమె బయటపడుతుందా లేదా? అనేది ఆసక్తికరం.



# గోదారి గట్టు మీద రామచిలుకవే.. ఫుల్ వీడియో ఇదిగో !

విక్టరీ వెంకటేశ్ తాజా బ్లాక్ బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో గోదారి గట్టు మీద రామ చిలుకవే పాట ఎంత హిట్టయ్యిందో తెలిసిందే. చాలా ఏళ్ల తర్వాత మళ్లీ మైక్ పట్టుకున్న రమణ గోగుల ఈ పాటతో తన మార్క్ చూపించారు. మూవీ ట్రైలర్ విడుదలైన నాటి నుంచి ఈ పాటపై రీల్స్ చేస్తూ నెటిజన్లు వైరల్ చేశారు. సోషల్ మీడియాలో ఈ పాట ఇప్పటికీ ట్రెండింగ్ లోనే ఉంది. తాజాగా ఈ పాటకు సంబంధించిన ఫుల్ వెర్షన్ ను మేకర్స్ యూట్యూబ్ లో విడుదల చేశారు. రమణ గోగుల, మధుప్రియ ఆలపించిన ఈ పాట సెన్సేషనల్ గా మారింది. ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో హీరోయిన్లుగా ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరి నటించారు.




# అభిమానుల వల్లే ఆ వ్యాధి బారినపడ్డాను: హీరో సిద్ధార్థ్

ఒకప్పుడు లవర్ బాయ్ గా తెలుగు ప్రేక్షకులను అలరించిన సిద్ధార్థ్ఆ తర్వాత ఒక్కసారిగా డౌన్ పలు వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారి వార్తల్లో నిలిచిన తమిళ హీరోతాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ షాకింగ్ విషయం చెప్పిన సిద్ధార్థ్తాను అరుదైన వ్యాధితో బాధపడినట్లు వెల్లడితమిళ హీరో సిద్ధార్థ్ ఒకప్పుడు లవర్ బాయ్ గా మంచి సినిమాలతో తెలుగు ప్రేక్షకులను బాగానే అలరించారు. కానీ, ఆ తర్వాత ఉన్నట్టుండి ఒక్కసారిగా డౌన్ అయ్యారు. ఆ మధ్యలో ఆయన చేసిన చిత్రాలు వరుసగా పరాజయం పాలవడం దీనికి ఒక కారణం అని చెప్పొచ్చు. దాంతో ఒక హిట్ కోసం పరితపించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కానీ, ఆ హిట్ మాత్రం అతనికి అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. ఆ తర్వాత హీరోగా కాకుండా కొన్ని సినిమాల్లో గెస్ట్ రోల్స్ లో కూడా కనిపించారు. సిద్ధార్థ్ పలు వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారి వార్తల్లో నిలిచారు. ఇప్పుడు తన ఫ్యాన్స్‌కు ఓ షాకింగ్ న్యూస్ చెప్పారు. తాను అరుదైన వ్యాధితో బాధపడిన్నట్లు, దానికి కారణం అభిమానులేనని బాంబ్ పేల్చారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ విషయాన్ని బయటపెట్టారు. "నేను ఒక అరుదైన వ్యాధితో బాధపడుతున్నా. ఆ వ్యాధి నాకు అభిమానుల వల్లే వచ్చింది. చాలా మంది హీరోలు సినీ పరిశ్రమలో స్టార్‌డమ్ కోసం పాకులాడుతూ ఉంటారు. నేను అదే చేశాను. కానీ, స్టార్‌డమ్ వచ్చాక నేను నా ఫ్యాన్స్ కారణంగా అరుదైన వ్యాధి బారినపడ్డాను. దాంతో స్టార్‌డమ్ వచ్చాక ఎంజాయ్ చేయాల్సిన టైమ్ లో చాలా ఇబ్బందులు పడ్డాను.చాలా మంది అభిమానులు నన్ను ఫాలో చేసి నాతో మాట్లాడటానికి ఆసక్తి కనబరిచేవారు. కానీ, నాకు వారితో మాట్లాడాలంటే భయమేసేది. చాలా టెన్షన్ పడేవాడిని. అలా ఎందుకు జరుగుతుందని ఒకసారి ఓ వైద్యుడిని కలిశాను. ఆ సమయంలో నేను పోస్ట్ ట్రమాటిక్ స్ట్రెస్ డిజాస్టర్ అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్నట్లు తెలిసింది. ఆ వ్యాధి నుంచి కోలుకోవడానికి నాకు ఏకంగా ఏడెనిమిదేళ్లు పట్టింది" అని సిద్ధార్థ్ చెప్పుకొచ్చారు. ఇక ఆయన మాటలు విన్న ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. ఇలాంటి వ్యాధి కూడా ఉంటుందా? అని ఆశ్చర్యపోతున్నారు.



# విచారణ అనంతరం రాంగోపాల్ వర్మ వ్యంగ్య పోస్ట్

'ఐలవ్ ఒంగోల్.. అండ్ ఐ లవ్ ఒంగోల్ పోలీస్ ఈవెన్ మోర్, త్రీ చీర్స్' అంటూ వర్మ పోస్ట్ విచారణ అనంతరం గంటన్నరలోనే పోస్ట్ వైసీపీ జిల్లా కార్యాలయంలో ఫోన్ వదిలి వచ్చిన వర్మ! ఫోన్ కోసం వెళ్లిన పోలీసులపై చెవిరెడ్డి వాగ్వివాదంచంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్, లోకేశ్ ఫొటోలను మార్ఫింగ్ చేసి వాటికి అనుచిత వ్యాఖ్యలు జోడించి సోషల్ మీడియాలో పోస్టు చేసిన కేసులో ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ శుక్రవారం పోలీసు విచారణకు హాజరయ్యారు. అనంతరం బయటకు వచ్చిన ఆయన గంటన్నర వ్యవధిలోనే వ్యంగ్యంగా చేసిన పోస్టు ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'ఐ లవ్ ఒంగోల్.. అండ్ ఐ లవ్ ఒంగోల్ పోలీస్ ఈవెన్ మోర్, త్రీ ఛీర్స్' అంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఇప్పుడు దీనిపై విపరీతమైన చర్చ జరుగుతోంది. ఒంగోలు పోలీసులను ఆయన ప్రశంసించారా? లేదంటే, గంటల తరబడి ప్రశ్నించినా తనను ఏమీ చేయలేకపోయారని ఎద్దేవా చేశారా? అన్న చర్చ మొదలైంది.కాగా, విచారణ సమయంలో మొబైల్ ఫోన్‌ను తమకు అప్పగించాలని పోలీసులు వర్మను కోరగా, అది తన మేనల్లుడి వద్ద కారులో ఉందని, అతడు హైదరాబాద్ వెళ్లిపోయాడని పోలీసులకు వర్మ బదులిచ్చారు. ఆయన సమాధానంతో సంతృప్తి చెందని పోలీసులు వర్మ ఫోన్ లొకేషన్‌ను చెక్ చేయగా అది వైసీపీ జిల్లా కార్యాలయంలో ఉన్నట్టు చూపించింది. దీంతో పోలీసులు అక్కడికి వెళ్లి ఫోన్ కోసం ఆరా తీశారు. అక్కడే ఉన్న మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి బయటకు వచ్చి పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. వర్మ ఫోన్ ఇక్కడ ఎందుకు ఉంటుందని చెప్పడంతో చేసేది లేక వారు వెనుదిరిగారు.




Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part  Without Written